# 'కంటియు ...ది పెంచుమన్న!

జి. లలిత



"అన్నయ్యా!" అంటూ బావు ... మన్నది రాగిణి. దుఃఖంతో గొంతు పూడుకపో ... ం, మరో మాట పెగలలేదు. భుజం మీద ... పపోతున్న బాబును ఎత్తుకొని అలాగే మెట్లమీదే ... బుచున్నది దిగాలుపడి. రాగిణి పిలుపుకు కంగారుగా బయటకు వచ్చిన భాస్కర్ —

"అదేం చెల్లాయ్! అలా వాకిట్లో పిలుచున్నా వేం? లోపలికి రామ్మా. బాబును మంచం మీద పడుకోబెట్టు" ఆప్యాయంగా అన్నాడు.

"అన్నయ్యా! ఎలా వెళ్ళానో అలాగే మరలా నీ గుమ్మం త్రొక్కక తప్పలేదు. ఆ భాగ్యరాలిని జన్మాంతం నీకి బరువుతప్పేలా లేదన్నయ్యా!" వెక్కి వెక్కి ఏడ్చింది రాగిణి.

"అవేం మాటలు చెల్లాయ్. ముందు ఇంట్లోకి పద" అంటూ భాస్కర్ రాగిణి చేయి పట్టుకొని నెమ్మదిగ లోపలకు నడిపించాడు.

"చెల్లాయ్! ఇలా అకస్మాత్తుగా బయలుదేరి వచ్చావేమ్మా? రాజారావేడి?" ఆదుర్దాగా అడిగాడు.

"మీ మర్దిగారి సుగుణసంపత్తినీకు తెలియదు గనుకనా అడుగుతున్నావు. ఇంక నేను ఏనుయ్యో, గొయ్యో చూచుకోక తప్పదు. ఆమాటే నీతో చెప్పు దామని వచ్చాను"

భారంగా నిట్టూర్చాడు భాస్కర్.

"ఊరుకోమ్మా. నీ కొచ్చిన కష్టం నాకొచ్చినట్లు గదూ? మన యిరువురి రక్తనాళాల్లో ఒకేరక్తం ప్రవహిస్తున్నదన్న విషయం విస్మరించకు నేనుండగా నీకేలోపం రానివ్వను." చెల్లిని ఓదార్చప్రయత్నిస్తూ, ధైర్యం చెప్పిచూచాడు భాస్కర్.

"ఆ తోడబుట్టిన పాపానికే నేను నిన్నుగ్ర హంలా చుట్టివస్తున్నాను. కాని ఎన్నాళ్ళిలా మానాభి మానాలు మంటగలిపి బ్రతకడం?" అడిగింది రాగిణి.

"నీమనసులో ఎటువంటి సంకోచాలు వద్దు చెల్లాయ్. మీ వదినసంగతి నీకు తెలిసిందేగా"

"ఎందుకు తెలియదన్నయ్యా. కన్న తల్లిదండ్రు లకు కరువైనా, ఆలోటు ఎందులోనూ కనుపించ నీయకుండ నీవూ, వదిన నన్నుపూలలోపెట్టి పెంచి నది, చీరెసారెతో వైభవంగా వివాహం చేసింది పుసుపు కుంకుమ పోసింది. మావారి బుద్ధి గ... తిన్నప్పుడంతా నన్ను కడుపులో పెట్టుకొని కాపా డింది. వారి ఉద్యోగం ఊడిపోయి నప్పుడం... నీ పంచనచేరి తలదాచుకున్నది. తెలియద... అన్నయ్యా! నీ కాళ్ళను చుట్టుకున్న ఈ బంధ... విడిపోయేలా లేదన్నయ్యా" అంటూ మరలా రాగి... ఏడ్వదొడగింది.

"ఊరుకోమ్మా, రాగిణి. పరిస్థితులు మారినం ... మ్మాతానబెంబేలుపడిపోకూడదు. కష్టాలుమనుషులకి కాక మానుకొస్తవా? బాధలు మనకు భగవం... డొసగే పరీక్షలు. మరి ఆపరీక్షలో నెగ్గాలి. రాగి... వదినగారు ఓదార్చారు.

రాగిణి, భాస్కరులు ఏకోదరులు. రాగిణికి అం... దేండ్లప్పుడే తల్లికాలధర్మం చేసింది. ఎదిగి కొం... ఊహ తెలిసేకాలంలో తండ్రీ కన్ను మూశాడు. భాస్కర్‌కు చెల్లెలంటే అమిత ప్రాణం. రాగి... అదృష్టంకొద్దీ వచ్చిన ఇల్లాలు ఈ అన్నాచెల్లె... అనుబంధాన్ని అర్థంచేసుకొని అనుగుణంగా వ... లుకున్నది. రాగిణికి యుక్తవయస్సురాగానే భాస్క... వరుని కొరకు గాలించాడు. రాజారావు రాగి... అన్ని విధాలా తగినవాడని భాస్కర్‌కు తోచిం... రాజారావుతో రాగిణి వివాహం ఉన్నంతలోనే వైభ వంగా జరిపాడు.

రాగిణి రాజారావుల దాంపత్యం ఏ ఒడుదుడు కులు లేకుండ మూడేండ్లు సాగింది. ఇంత... రాగిణి కడుపున ఓ కాయ కాచింది. రాజారావు...

ఏదో మార్పును పసిగట్టింది రాగిణి. ఆఫీసులో పని ఎక్కువగ ఉన్నందువలన అలా ఉంటున్నాడని ఆదిలో సరిపెట్టుకున్నది. కాని రాను రాను రాజారావు అసలు ఇంటిగొడవలేవీ పట్టించుకోవడమే మానేశాడు. రాగిణి పట్ల ముభావంగా వర్తింపసాగాడు. భర్తలో వచ్చిన ఈ మార్పు రాగిణి తల్లడిల్లి పోయినది. తనలో ఏమైనా లోపమున్నదేమోనని ఆత్మ పరీక్ష చేసుకున్నది. రాజారావును సంతోష పెట్టడానికి శతవిధాల ప్రయత్నించింది. భర్త హృదయాన్ని అర్థం చేసుకోవడానికి సతమతమైనది. కాని అదంతా వ్యర్థ ప్రయత్నమే అయింది. ఉన్నట్టుండి ఒకరోజు రాజారావు ఎక్కడికో ఉడాయించాడు.

మూడు రోజుల వరకు రాగిణి రాజారావు జాడ తెలియక కంటికి మింటికి ఏకధారగా ఏడ్చింది. మూడో రోజున పిడుగులాంటి వార్త ఆమెను మరింత హతాశురాలిని చేసినది. ఆఫీసు డబ్బుతో సహా రాజారావు పలాయనం చిత్తగించినట్లు తెలిసింది. అభిమానవతియైన రాగిణి సిగ్గుతో కుచించుక పోయినది. నిరాధారంగా, నిస్సహాయంగా, విలువ నీడలేక అన్నపంచ చేరింది.

భాస్కర్ దంపతులు రాగిణికి వచ్చిన ఈ కష్టంలో ఎంతో ఆదుకున్నారు. రోజులు గడిచే కొలది రాగిణికి రాజారావులో నమ్మకం సన్నగిల్లింది. ఇంక తన బ్రతుకుకు తరుణోపాయం లేదని క్రుంగి పోయింది. కాని ఆమెకు భాస్కర్ ధైర్యం చెప్పారు. రాజారావులో భాస్కర్‌కు విశ్వాసమున్నది. రాజారావు మిత్రులద్వారా వాకబుచేసి అతని ఉనికిని కనిపెట్టి, ఎక్కడున్నది తెలుసుకొని పిలుచుకవచ్చాడు. భాస్కర్ మంచితనం ముందు రాజారావు తాను చేసిన తప్పు పనులకి పశ్చాత్తాపపడ్డాడు. ఇంక ఇటువంటి బుద్ధితక్కువ పనులు ఎన్నడూ చేయనని వాక్కిచ్చాడు. భాస్కర్‌ది చాల ఆర్ద్రహృదయం. ప్రతి మనిషిలో మంచి, చెడు అన్నవి రెండూ ఉంటవని తోటమాలిలా పాటుపడితే ఎప్పటికైనా ఆ వృక్షం మంచిఫలాన్ని ఇవ్వకపోదన్నది అతని సిద్ధాంతం. పడ్డవాళ్ళందరూ చెడ్డవాళ్ళు కాదంటాడు అతడు.

తన పలుకుబడిని ఉపయోగించి మరో ఆఫీసులో రాజారావును పనికి కుదిర్చాడు. చెల్లెలిమీద ప్రేమకొద్దీ మర్దిని బాగుచేయాలన్న పట్టుదల భాస్కర్‌లో ఇనుమడించింది. చితికిపోయినగూటిని మరలా కట్టుకున్నట్లనిపించింది రాగిణికి. "రాజారావులోని ఈ మార్పు నిలకడగా ఉంటుందా?" ప్రశ్నించింది అపనమ్మిక. వ్యసనాల వాగురల్లో చిక్కుకున్నవాళ్ళు అంత సులభంగా విడుదల పొందరని నిరుత్సాహాన్ని నూరిపోసింది. కాని భాస్కర్‌మాట లామెకు ఏనుగుబలాన్ని ప్రసాదించేవి.

"మంచివాళ్ళను మనం ప్రేమించటంలోగొప్పేమున్నదమ్మా? బలహీనతలకు లోనైన వారికే మనం చేయూత నివ్వాలి. చెడ్డవాళ్ళని అందరూ చీదరించుకుంటే యింకవాళ్ళుబాగుపడేదెలా? చూడు చెల్లాయ్, నీవే రాజారావును మార్చాలి. నీ అనురాగమే అతనిలో నిద్రాణమై వున్న మానవతను మేల్కొల్పాలి. అతనిలో లోపించిన నైతికబలాన్ని చేకూర్చాలి./ ఈ జీవితంలో భగవంతుడు నీ కప్పగించిన మహా బాధ్యత అదేనమ్మా."

ఈ బాధ్యత బరువును తాను మోయగలదా? అంతటి ఆత్మస్థైర్యం తనకున్నదా?

ముందు వెనకల ఆలోచించకుండా, కట్టుకున్న భార్య అని అయినా భావించకుండా. తనను అలా విడిచిపెట్టిపోయిన రాజారావంటే రాగిణికి మొదట్లో కొంత అలక్ష్యంగానే వుండేది. పైగా పదిమందిలో తలవంపులు తెచ్చే పనిని చేశాడు. కాని అతనిలో పరివర్తనకు ఆమె క్రమంగా ముగ్ధురాలై, ఎప్పటి మాదిరే సంసారాన్ని సుఖదాయకంగా గడపసాగినది. ఆ మొదటి గాయం క్రమంగా మాని మచ్చ మాత్రం మిగిలింది.

తుపానుకు ముందు ప్రశాంతతలాగ రోజులు సాఫీగాసాగుతున్నవి. ఇంతలో అవాంతరం ముంచుకొని రానేవచ్చింది. రాగిణి సంతోషం మున్నాళ్ళ ముచ్చటే అయినది. రాజారావు బుద్ధి మరల్లా పెడత్రోవలు తొక్కసాగినది. భాస్కర్ చేసిన ప్రయత్నమంతా బూడిదలో పోసిన పన్నీరయినది. చెప్పాపెట్టకుండా మరలా రాజారావువెళ్ళిపోయాడు. ఈ మారు రాగిణికి దుఃఖంకన్న కోపం అవధులు దాటింది. కుదురులేని మనిషి ఎందుకో ఆడదాన్ని కట్టుకొని దాని గొంతు కోయడం? భాస్కర్‌మీద కూడా కోపం ఉప్పొంగింది. మంచట మంచి! మనుషులూ-మనసులు మారుతవట! పుట్టుకతో వచ్చిన బుద్ధులు పుడకలతోగాని పోవని పూరకే అన్నారా పెద్దలు! ఊహూ. ఇంతకూ ఇదంతా తన దురదృష్టం. ఒకరి నెందుకనుకోవాలి? ఇప్పుడు తానేమి చేయాలి? మరలా అన్నయ్య దగ్గరకే వెళ్ళాలా? ఊహూ రాగిణికి మనస్కరించలేదు. మరెక్కడకు వెళ్ళగలదు. ఆలోచన తెగలేదు. తన కాళ్ళమీద నిలువగలిగే స్తోమత రాగిణికి లేదు. ఎంతకాలం అన్నయ్య మంచితనాన్ని ఆసరాగా చేసుకొని బ్రదకడం? ఈ మారు తనను ఏ ప్రలోభానికి కన్నా పంపమని భాస్కరును అడగాలని నిశ్చయించుకొని, చివరకు అక్కడికే బయలుదేరింది రాగిణి.

• • •

"చెల్లాయ్! రాజారావు రాజమండ్రిలో వున్నట్లు తెలిసిందమ్మా"

పత్రికతిరగవేస్తున్న రాగిణితో చెప్పాడు భాస్కర్. రాగిణి భాస్కర్ ఇల్లుచేరి మూడు నెలలవుతున్నది.

"రాజమండ్రిలో వుంటేనేం. రంగూన్‌లో వుంటేనేం. ఇంక వారి గొడవ నా కనవసరం." అన్నది విసురుగా.

"చూడమ్మా అతను. నీ భర్త. చావు మిమ్మల్ని విడదీసేంతవరకూ అతని బాగోగులు నీకు కాకపోతే ఇంకెవరికీ?"

"అన్నయ్యా! ఈ మెట్టవేదాంతంనాకుచెప్పకు. ఇలాంటి మాటలు వినివిని నా చెవులు తూట్లుపడ్డవి. నాకూ మానాభిమానాలున్నవి. ఊరి వారి దయాదాక్షిణ్యాలకు భార్య నప్పగించే భర్తమీద నాకెలాంటి గౌరవమూ లేదు." ఖచ్చితంగా చెప్పింది రాగిణి.

"విధానమే ప్రధానమన్నారు చెల్లాయ్, తొందరపడకుండా విను. రాజారావు ఎల్లుండి వస్తున్నాడు."

"ఇక్కడికి వస్తున్నారా? ఏ ముఖంపెట్టుకుని వస్తున్నారు? వస్తున్నట్లు నీకు వ్రాసారా?"

"లేదమ్మా, అతనెక్కడున్నది తెలుసుకొని నేనే రమ్మని వ్రాసాను." నెమ్మదిగ అన్నారుభాస్కర్.

"అన్నయ్యా! అనుభవం నేర్పే పాఠాలైనా నేర్చుకోవాలి. ఓమారు తగిన శాస్తి చేసినీపరువు మంటగలిపిన ఆయనను మరలా రమ్మని ఎందుకు వ్రాసావు?" నన్నుమోస్తున్నది చాలక, ఇంకొకరిని మేపడానికా?"

# నవగీతం

మేం మానవులం నవీనులం
ఎవ్వరికీ కానేకాం వారసులం
మేమంతా ఋణపక్షం లోకమంతా ధనపక్షం
మాచుటూ బుసలుకొడుతున్న విషోరగాలు
మా ధైర్యం మాకురక్ష వజ్రసంకల్పం
ఛేదిస్తుంది అడ్డొచ్చే సమస్తాన్ని
మాపాట పల్లించదు కవిత్వాన్ని
వ్యాపిస్తుంది నవ నవ
తా, సదయతా సమతా మమతా సుమాలు
మంచిని ప్రేమిస్తాం చెడును సహిస్తాం
మంచినిపెంచడమే మా ధ్యేయం
పాతసనాత నాచారాలు మతమౌఢ్యాలు
మాకు చేత
విజ్ఞాన జ్యోతికిదే మా జోత
అతినవ్యత మా తలపైపువ్వు
కాలం కదలికలో మనుగడ పంకరలు
బ్రతుకుకొసల మండుతున్న కోరికలు
వెలుగును కబళిస్తోంది చీకటి
ఆనందాన్ని హరిస్తోంది దారిద్ర్యం
ఈ వై పరీత్యాలు ఇంకానా? ఇకపైచెల్లవు
లోకశిలా హృదయాన్ని పగలగొడతాం
ప్రేమవర్షాన్ని కురిపిస్తాం
బ్రతుకులో ప్రేమకు కరుణకు పట్టంగడతాం
భవిష్యత్తును శాసిస్తాం
బంగరుబాటలు వేయిస్తాం.

— శివకుమా

"రాజారావు బరువునేను మోయ వటం లేదమ్మా. ఇక్కడ రైప్‌మిలు యజమాని పదర్శ నం నా స్నేహితుడే. అతగాడికి విష పంతా చెప్పాను. రాజారావుకు పనియిస్తానన్నాడు నది.
రాగిణి అగ్నిమీద గుగ్గిలం పోసినట్లు అ
"అన్నయ్యా! నీకు మతున్నదా? ఒక్క మారు కాదు, రెండు మారులు బుద్ధిపూ ర్వకంగా ఆఫీసు డబ్బును అపహరించిన వ్యక్తిని మరలా నమ్మి ఎవరయ్యా పని యిస్తున్నది? అన్నయ్యా ఇప్పటికే నీ బరువు తడిసి మోపుడయిన వద్దు న్నయ్యా! నా మాట విను. ఈమారు జరి గితే, మధ్యలో నీ మాట పోవడమేకాకుం నష్టం కూడా నీవే యిచ్చుకోవలసి వస్తుంది. చిన నావిని. నా మాట తోసివేయకు. ఈ ఫలంలేని కొరకు ఇంత ప్రయాస పడేకన్న నా కొక రోపాధి చూపించు. నేనే నాలుగు రాళ్లు తెచ్చుక టాను."
"ఆవేశ పడకు రాగిణీ - నవ్విన ప చేనే పండిందంటారు. రాజారావుకుకూడా ఏం పైబడు తున్నవి కదూ?"
"మంచి మనిషికో మాట. మంచి గొడ్డుకో దెబ్బ అన్నారు. అసలు బుద్ధి మారితే దా..."
"ఆవేశ పడకు రాగిణీ! నీవు రావును ఏమీ అనకమ్మా. ఈ మారు మా ల్లోనేగా ఉండబోతున్నారు. అంతా సవ్యంగా గుతదనే నమ్మకం నా కున్నదమ్మా."
భాస్కర్ అమాయకతకు ఏమనా రాగిణికి తోచలేదు.
"ఏమో అన్నయ్యా! వారు ప పనటమే కదా నేనూ కోరేది. కాని నీ కున్న న్ క నాకు లేదు. నీ కొరకు ప్రయత్నిస్తాను."

• •

"రాజారావ్! ఇలా రావయ్యా!" యజ మాని సుదర్శనం పిలిచాడు. యజమా ఎందుకు పిలిచాడోనని వ్యవతగవచ్చి చేతులు కట్టుక నిలు చున్నాడు రాజారావు.
"చూడు రాజారావ్! నీవు పనిలో చే వత్సరం న్నర అవుతున్నది. నీ పనిని ప్రత్యే ంగా గమ నిస్తూ వచ్చాము. చాలా మెళకువగా, ప్ర గా చేస్తు న్నావు. నీ శ్రమవలన మిల్లు రాబడి సింది."
"అదేమిటండీ అలా అంటారు. ప తెలివి తేటల వలన లాభాలు వస్తున్నవి." వినయంగా అన్నాడు రాజారావు.
"అలాకాదయ్యా! పనివాళ్ళ సహకారం లేకుండ ఏదీ జరగదు. చూడు, నీ పనితనానికి ప్రతిఫలంగా నిన్ను క్యాషియరుగా ప్ర మోట్ చేయా లనుకుంటున్నాము." ఎదురుచూడనది ఇవటంచేత ఓ క్షణం విస్తుపోయాడు రాజారావు. తరువాత నెమ్మదిగ తేరుకొని యజమాని అనుగ్రహానికి కృతజ్ఞత తెలుపుకున్నాడు.
"క్యాషియరుగానాండీ? మీ దయ"
"జాగ్రత్తగా నీ బాధ్యతల్ని నిర్వహించుతావని ఆశించుతాను."
"నా శాయశక్తులా పాటుపడతాను. నాయందు మీకు కలిగిన ఈ నమ్మకను పోగొట్టుకోను." మనః పూర్వకంగానే అన్నాడు రాజారావు.

రాజమండ్రి నుండి తిరిగివచ్చిన రాజారావును, భాస్కర్ అన్నట్టే రైస్‌మిల్లుపనిలో ప్రవేశపెట్టాడు. రాజారావు భాస్కర్ ఆదరణకు, ఆప్యాయతకు ఆశ్చర్యపోయాడు నిజంగాభాస్కర్‌లాంటి వ్యక్తులు లోకంలో వుంటారా అనిపించింది. తనను చూచి చీదరించుకోడానికి బదులు చేరదీసి ఆదరించుతు న్నాడు. ఎంతటి విశాల హృదయుడు. ఎంతటి మహోన్నత భావాలు! భాస్కర్ సమక్షంలో రాజా రావులో తాచర ఏర్పరచుకున్న చిమ్మ చీకట్లుమటు మాయం కాసాగినవి.

* * *

భోజనం చేస్తున్న భాస్కరానికి వీధిలో కేకవిని పించింది.
"భాస్కరంగారూ! భాస్కరంగారూ!"
ఎవరది? మిల్లు ప్యూన్ సుబ్బయ్యలా గున్నాడే! అనుమానంగా వీధిలోకవచ్చాడుభాస్కర్.
"ఏమిటి సుబ్బయ్యా! ఎప్పడని ఎండలో ఇలా వచ్చావు?" అడిగాడు భాస్కర్.
"రాజారావుగారున్నారాండి?"
"రాజారావా! లేదే. ఉదయాన్నే మిల్లుకేగా వస్తా!"
"ఆఁ. ఆఁ. మిల్లుకే వచ్చినారండి. బాంకుకు డబ్బు కడతానని, నాలుగొందలు పట్టుకెళ్ళినారట. ఇంతవరకూ రాకపోతే, అయ్యగారు మాపిరమ్మ న్నారండి" ఆ మాటలు వింటున్న భాస్కర్‌కు గుండె ఆగినంతపనైంది
"ఆఁ. బ్యాంకుకు డబ్బు తీసుకవెళ్ళినవాడు రాలేదా? దిగాలుపడి వింటున్నాడు. లోపలినుండి ఈ సంభాషణను వింటున్న రాగిణి బాణంలా బయటకు దూసుకవచ్చింది. ఆమె ముఖాన్ని చూడ లేకపోయాడు భాస్కర్. ఆమె కోపంతో పోతున్నది.
"అన్నయ్యా! చితికిపోయిన నా సంసారాన్ని చక్కబరచడానికి, నీ యింటిని గుల్ల చేసుకో వద్దని అప్పుడే అన్నాను."
భాస్కర్ రాగిణికి సమాధానం చెప్పకుండ, మౌనంగా ఇంట్లోకి వెళ్లి కండువా వేసుకొని, మిల్లువైపు నడిచాడు. సుదర్శనం ముఖం చూడట మెలా? తనమాట నమ్మకం మీదేకదా రాజారావును పనిలో పెట్టుకున్నది! అతనికి యీనష్టం రానివ్వ కూడదు. వస్తూవస్తూ బీరువాలోని భార్య బంగారు గొలుసును. తీసుక వచ్చాడు భాస్కర్. దానిని అమ్మి ఆ డబ్బు తీసుకవెళ్ళి సుదర్శనానికి ఇచ్చే యాలి. భాస్కర్ అడుగులు తడబడుతున్నవి.
"సుదర్శనం, నన్ను క్షమించు. దయచేసి ఈ డబ్బును జమకట్టుకో" తలదించుకొని, సుదర్శనం ముఖంలోకి చూడలేక నేరస్తునిలానిలబడి అన్నాడు భాస్కర్.
"భాస్కర్! ఈ డబ్బును నేను ముట్టను. నీవు మిల్లు పనివాడివికాదు. డబ్బు మిల్లుది. డబ్బుతీసుక వెళ్లినవాడు మిల్లుఉద్యోగి రాజారావు. మధ్యలో నీడబ్బుకు ఎలా ముడిపెట్టడం?" అన్నాడు

(మిగతా 49వ పేజీలో)



ఏర్పాటు. నిర్వహణ బాధ్యత ప్రమీల అనే ప
...లికది. అందుచేత ఆమె మేలా ఉత్సవాలు :
మూడురోజులూ. మిగిలిన విస్తరణాధికారు
బాటు ఆ వూళ్ళో వుండవలసివచ్చింది.

ఆఖరు రోజున సమితి అధికారులంతా
దర్శనం కోసం దేవాలయంలోకి బయలుదేర
ప్రమీల కూడా వారి ననుసరించింది. సమి
ప్రముఖ మెంబరయిన ఆ గ్రామ ప్రెసిడెంటుగా
దాదాపు పరిగెత్తుకుంటూ వచ్చి దేవాలయం
రావద్దని ప్రమీల నడ్డగించారు.

"ఎందు కండి నన్నడ్డగిస్తున్నారు" అడి
ప్రమీల.

"దేవాలయంలోకి చెప్పులతో రావడమేమి
తీవ్రంగా ప్రశ్నించాడాయన.

గర్భగుడిలో కయితే చెప్పులతో ఎవరూ
రనుకొంది. ఇది మరీ దేవాలయ ప్రాం
మేగా?"

"అహ. అదేంకాదు. ప్రాంగణంలోకి
మాత్రం. చెప్పులతో రావచ్చునా?"

"మరినాముందు వెళ్ళిన వారంతా చెప్పు
వెళ్ళారు గదా! వారందరినీ ఏమీ అనకు
నన్ను మాత్రమే నిగ్గదీస్తున్నారేమిటి?"

ప్రమీల మాట వినిపించుకోనట్లు న
ప్రక్కనున్న ఎవరిమీదో కేకలేయడం
ట్టారు. ప్రెసిడెంటుగారు.

నెమ్మదిగా చెప్పులు వదిలి, ఆలయ ప్ర
ద్వారం వద్దనే ఒక మూలగా వుంచి లో
అడుగు పెట్టబోయింది ప్రమీల. మళ్ళీ పరి
కొచ్చాడు. ప్రెసిడెంటు అరుస్తూ, ఒగర్చుతూ

"ఇదిగో! చూడమ్మాయ్! లోపలికెళ్ళొద్దని
సార్లు చెప్పాలి? చెప్పినకొద్దీ వెటకారమెందుకు

"ఏం? ఇప్పుడెందు కెళ్ళగూడదు. చె
బయటే వదిలేశానుగా?"

"ఉంచావులేవమ్మా చెప్పులు! అసలు
స్థానాల్లోకి అడ్డమైన కులాలవాళ్ళూ ప్రవేశించ
వీల్లేదు" దాదాపు గర్జించాడు ప్రెసిడెంటు.

ఆయన చివరిమాటతో ప్రమీలకి అరికాలి
నెత్తికెక్కింది. "ఏమిటి మీరనేది? ఇక్కడ
మైనవాళ్ళు ఎవరు? దేవాలయంలోకెళ్ళి
చూచే అధికారం యిప్పుడందరికీ వుంది"

"ఆహా...అవన్నీ తెలుసుమాకు నువ్వేం
క్కర్లా. నాలుగింగ్లీషు ముక్కలు నేర్చి ఉద
చేయగానే మహా గొప్పదాన్ననుకుంటున్నావే
కూడు దొరికినంత మాత్రంతో కులం మర్చి
ఎలా?"

"మాటలు జాగ్రత్తగా రానీండి ప్రెసి
గారు. మీ హద్దుమించి మాట్లాడకండి. గు
వెళ్ళేందుకు కులం మర్చి పోనక్కరలేదు.
కులాలవారూ సగర్వంగా, తాము ఫలానా వా
చెప్పుకుంటూ వెళ్ళచ్చు...' ఇలా అంటూ
డుగా ముందుకు నడిచింది ప్రమీల. ప్రెసి
...ను చేతులడ్డంగా చాచి నిలబడి. అరి
ఇదిగో! ఆగమని చెప్పేది నీక్కాదూ! న
ల్సేమీ యిక్కడ చెల్లవు. ఇది మా స్వంత
వం. గవర్నమెంటుకేం పనిలేదు దీంతో.

స్తోందా?"

అవమానంతో గుండెలు కాలిపోతోంటే బయటి
కొచ్చేసింది ప్రమీల.

బి. డి. ఓ. గారితో సహా సమితి విస్తరణాధి
కారులంతా - యింత జరుగుతున్నా - ఒక్కరూ
నోరెత్తి మాట్లాడలేదు. మౌనంగా దైవ దర్శనం
చేసుకుని, చల్లగా బయటికొచ్చేశారు.

ఇలాంటి సంఘటనలు వ్రాయాలంటే మరిం
కెన్నో వున్నాయి. ఇవన్నీ చూస్తోంటే. పంచాయితీ
రాజ్య పాలన ద్వారా శ్రేయోరాజ్య స్థాపన అంటే
యిదేనా అని ఏడ్వలేక నవ్వుకోవలసి వస్తోంది.

★

# మంచియున్నది పెంచుమన్న

(43 వ పేజీ తరువాయి)

సుదర్శనం.

"సుదర్శనం! ఏదో స్నేహానికి మొగమాటపడి
నాపిచ్చినమ్మకాన్ని కాదనలేక, నామాటను తీసివేయ
లేక, నా చెల్లెలి దీనావస్థపై జాలిపడి రాజారావుకు
పని యిచ్చావు. కాని అతని వలన నీకీ నష్టం
వస్తే, దానికి బాధ్యుడ్ని నేనుకానూ?"

"నా మిల్లుకు లాభాలు బోలెడు. ఈపాటినష్టాన్ని
నా మిల్లు భరించగలదు భాస్కర్. వ్యాపారంలో
లాభనష్టాలు రెండింటిని భరించాలి. ఆ డబ్బును
పట్టుకెళ్ళి ఆ బంగారు గొలుసును విడిపించుకో"
అని నవ్వుతూఅన్న సుదర్శనం మాటలకు భాస్కర్
దిగ్భ్రాంతి చెందాడు.

"ఏమిటంటున్నావు సుదర్శనం? నేను గొలు
సును పెట్టితెచ్చినట్టు నీకెలా తెలుసు."

"నాకంతా తెలుసులే భాస్కర్. ఏమి
సుబ్బయ్యా? నేను చెప్పినది నిజమేనా?"

"నిజమేనండి అయ్యగారూ. ఈ బాబు ఎనకా
తలే నేనున్నది ఆ బాబు సూడనేదు."

"భాస్కర్! నీవంటి ఉత్తముడి స్నేహమే పది
వేలు. నా మాట కాదనకు. అధోగతిలో ఊబిలో
కూరుక పోయిన రాజారావును పైకిలాగి, అతని
లోని పాశవికతను పోగొట్ట ప్రయాస పడ్డావు.
నేనూ నీ లక్ష్యాన్ని గుర్తించి, నీ వ్యాపారానికి
కొంతపెట్టుబడి పెట్టాలనేరాజారావుకు పనియిచ్చాను.
మనం తలపెట్టినది కొనసాగకపోతే, దానికేమీ
చేయగలం?" అని చిరునవ్వుతో అంటున్న సుద
ర్శనాన్ని భాస్కర్ బిత్తరపోయి చూశాడు.

ఇంతలో హడావిడిగా రాజారావు ప్రవేశించాడు.
అతన్ని చూడటంతోటే సుదర్శనం ముఖంమీదచిరు
నవ్వు చెదరిపోయింది. కొంచెంకోపంతో కఠినంగా
రాజారావును అడిగాడు 'బ్యాంకుకు వెళ్ళినవాడివి ఈ
వేళకొస్తున్నావేం రాజారావ్?'

"క్షమించాలి సార్! బ్యాంకుకు డబ్బుకడదా
మని నాలుగువందలు తీసుకొని బయలుదేరానండి
దారిలో నా సైకిలు. ఒక స్కూటర్‌తో ఢీకొని.
యాక్సిడెంటు జరిగింది. అతగాడికి కొంచెం బలం
గానే గాయాలు తగిలినై. అతడిని ఆసుపత్రికి చేర్చి
పోలీసులకు సంజాయిషీ చెప్పుకుని, బయటపడే
సరికి ఈ వేళయింది. నన్ను క్షమించాలి. ఇదు
గోండి డబ్బు." అంటూ నాలుగు వందలు తీసి బల్ల
మీదపెట్టి నిలుచున్నాడు రాజారావు.

సుదర్శనం నవ్వుతూ భాస్కర్‌పైపు చూచాడు.
అప్పటివరకూ ఆవేదనతో ముడుచుకున్న భాస్కర్
ముఖం ప్రశాంతంగా, ప్రసన్నంగా విప్పారింది.

"భాస్కర్ వంటి బావమరిది ఉన్నందుకు నీవు
గర్వించాలోయ్ రాజారావు" అన్నాడు సుదర్శనం.

అప్పటివరకు భాస్కర్ ఉనికిని గుర్తించని
రాజారావు. భాస్కరును చూచాడు. విషయాన్ని
గ్రహించుకొని కొంచెం సిగ్గుపడ్డాడు.

"బావా! నే నిదివరకటి రాజారావును కాను. నా
మంచితనంలో నీకున్న నమ్మకే దానికి నీవు పోసి
పెంచినది" అని కృతజ్ఞతా భావంతో జీరపోయిన
గొంతుకతో అన్నాడు రాజారావు.

★

